ఈనాడు
ఎన్ఆర్ఐ

# రాజా కృష్ణమూర్తికి మద్దతుగా ఫండ్ రైజింగ్



ఇంటర్నెట్‌డెస్క్, హైదరాబాద్: అమెరికాలోని డల్లాస్‌లోని డాక్టర్ ప్రసాద్ తోటకూర నివాసంలో ఇల్లినాయిస్ నుంచి డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా పోటీచేయనున్న రాజాకృష్ణమూర్తికి మద్దతుగా ఫండ్ రైజింగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ.. నవంబర్ 8న జరిగే ఎన్నికల్లో కృష్ణమూర్తి కచ్చితంగా గెలుస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఇటీవల ఫిలడల్ఫియాలో నిర్వహించిన సమావేశంలో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా కృష్ణమూర్తిని ఒక మంచి నేతగా పరిచయం చేశారని వెల్లడించారు. మూర్తి గెలిస్తే భారత సంతతికి చెందిన నాలుగో వ్యక్తి అవుతాదని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ ఎంవీఎల్ ప్రసాద్ మాట్లాడుతూ.. మూర్తి ఎంతో కష్టపడే వ్యక్తి అని, ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు.

అనంతరం కార్యక్రమంలో కృష్ణమూర్తి మాట్లాడుతూ.. అమెరికాలో భారత సంతతి వ్యక్తులు అన్ని రంగాల్లో ముందున్నారు కానీ రాజకీయాల్లో వారి భాగస్వామ్యం తక్కువగా ఉందన్నారు. తాను గెలిస్తే అమెరికా రాజకీయాల్లో భారత ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సహకిరంచిన వారిని, హాజరైన భారతీయులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో డాక్టర్. తోటకూర ప్రసాద్, ఎంవీఎల్ ప్రసాద్, సీసీ థియోఫైన్, పాల్ పాండియన్, శ్రీధర్ తుమ్మల, సాయిసతీశ్, ప్రశాంత్ గానేసా, స్వరూపా తోటకూర, కార్తికా గనేసా, మురళీ వెన్నెం, అమిత్రత్ క్రిపాలిని, మహేశ్ గూడూరు, రామ్కి చేబ్రోలు, ఫాతిమ, తైఇయాబ్ కుంద్వాల్, తన్వీర్ అండ్ బెనర్జీ అర్పి, అబిద్ అబేది, విజయ,

లక్ష్మణ్ ఉప్పాలా, డాక్టర్ సాత్ గుప్తా, మహేశ్ సేతీ, డాక్టర్ సీఆర్ రావు, శ్రీకాంత్ పోలవరపు, పరిమళ, దినేశ్, సింధూ, చెన్నకేశవులు మొక్కంపాటి, షిజు అబ్రహం, రాఘవేంద్ర కులకర్ణి, అరవింద్ ముప్పూడి, మోహన్ చంద్రన్, మురుగనాథన్, పలనిస్వామి, శ్రీనివాస్ కాసు, డాక్టర్ ధ్రువ్ బాల్కొండ, డాక్టర్ యోగిచిమాత తదితరలు పాల్గొన్నారు.